**AWARENESS PROGRAM ON ENVIRONMENTAL PROTECTION-PREPARATION OF CLAY IDOLS OF GANAPATHI**

**Report**

**Dated: 02-09-2019**

In connection with the upcoming festival of Vinayaka chavithi that falls on 02-09-2019, the N.S.S Unit of the college has taken up the preparation of eco-friendly Ganesh idols with clay in the college premises under the guidance of N.S.S Program Officer, Sri .G.Mohan, Lecturer in Public Administration.

Students prepared idols of Ganapathi by using clay with the help of molds. Due to the lack of awareness on usage of chemicals i.e. Plaster of Paris, plastic material and synthetic colors in making idols, the environmental pollution has been increased very much. Students prepared idols of Ganapathi with clay and distributed to students and staff of this college and to surrounding people of Bellampally town.

Pamphlets have been released by the principal, regarding the awareness of using eco-friendly Ganapathi idols and distributed to the surrounding people by the students. Students and the people were aware of the 'do's and 'don'ts during the festival procedure and Nimajjanam.

NSS Programme Officer PRINCIPAL

Photos


(Kakatiya University)
ప్రకృతిని ఆరాధిద్దాం - మట్టి వినాయకులను పూజిద్దాం
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బెల్లంపల్లి


BIOLOGY LAB
(Kakatiya University)


BIOLOGY LAB
సేవా పథకం
(Kakatiya University)




**press clippings : -**

# ఏడేళ్లుగా మట్టి విగ్రహాలు పంపిణీ



**మట్టి విగ్రహాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు**

**బెల్లంపల్లి:** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఏడేళ్లుగా మట్టి వినాయకులను తయారు చేసి భక్తులకు అందిస్తున్నారు. రసాయనిక పదార్థాలతో తయారు చేసిన విగ్రహాలను ప్రతిష్టించడం వల్ల పర్యావరణానికి హాని కలుగుతుండటంతో పాటు నిమజ్జనం చేసిన చెరువు నీరు కూడా కలుషితమవుతుందని 2013 నుంచి ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్వతహాగా మట్టి విగ్రహాలను తయారు చేసి పంపిణీ చేస్తున్నారు. భక్తులు ,ప్రజలకు పర్యావరణంపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రతియేటా 300 వరకు మట్టి విగ్రహాలను తయారు చేసి అడిగిన ప్రతి ఒక్కరికి ఉచితంగా అందజేసి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సారి కూడా మట్టి విగ్రహాలను తయారు చేసి భక్తులకు అందజేయడానికి సన్నాహాలు చేశారు.

shi.com

సాక్షి SAKSHI TELUGU DAILY Sun, 01 September 2019
https://epaper.sakshi.com/c/43095313

# పర్యావరణ సంరక్షణ కోసం మట్టిగణపతులు



మట్టి విగ్రహాలతో విద్యార్థులు, ప్రిన్సిపాల్

**బెల్లంపల్లిటౌన్, ఆగస్టు 27:** ప్రతి ఒక్కరూ పర్యావరణ సంరక్షణకు మట్టిగణపతులను పూజించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గోపాల్ అన్నారు. మంగళవారం తాళ్ళగురిజాల రోడ్డులోగల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వినాయకచవితి సందర్భంగా తొమ్మిది రోజుల పాటు మట్టిగణపతులను పూజించాలని కోరుతూ కళాశాలలో విద్యార్థులు మట్టి గణపతులను తయారు చేశారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో నీరు కలుషితం అవుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి మోహన్, అధ్యాపకులు డాక్టర్ ఏకాంబరం, శంకర్, తిరుపతి, ప్రభాకర్, రజిత, మాధవకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Wed, 28 August 2019
https://epaper.andhrajyothy.com/c/42941792

# మట్టి విగ్రహాలతో పర్యావరణానికి మేలు



కాసిపేట: మట్టి గణపతులతో విద్యార్థులు

**బెల్లంపల్లిటౌన్, ఆగస్టు 31:** తొమ్మిది రోజుల పాటు జరుపుకునే వినాయచవితి వేడుకల్లో ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను వాడాలని పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, అధ్యాపకులకు, సిబ్బందికి ప్రిన్సిపాల్ గోపాల్ పాల్గొని మట్టి గణపతులను పంపిణీ చేశారు. శనివారం కళాశాలలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆరు సంవత్సరాలుగా కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను తయారు చేసి పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మట్టి గణపతులు వాడాలని ప్రతి ఒక్కరికి విద్యార్థులు సూచించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి గజెల్లి మోహన్, అధ్యాపకులు రాజేశ్వర్‌రావు, డాక్టర్ ఏకాంబరం, తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

**కాసిపేట, ఆగస్టు 31:** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ముత్యంపల్లి విద్యార్థులు మట్టి గణపతులను తయారు చేశారు. మట్టి విగ్రహాలను తయారు చేసి ప్రజలకు పంపిణీ చేశారు. హెచ్ఎం రమేష్ మాట్లాడుతూ ఉత్సవాల్లో మట్టి గణపతులను వినియో గించాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



బెల్లంపల్లిటౌన్: విగ్రహాలను పంపిణీ చేస్తున్న ప్రిన్సిపాల్

**భీమిని:** మామిడిగూడ ప్రాథమిక పాఠశాలలో శనివారం మట్టి వినాయక విగ్రహాలను విద్యార్థులు తయారు చేశారు. హెచ్ఎం రవి మాట్లాడుతూ మట్టి విగ్రహాలతో పర్యావరణానికి ఎలాంటి హానీ జరగదన్నారు. ప్రతి ఒక్కరు మట్టి గణపతులను పూజించాలన్నారు. కార్యక్రమంలో రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.



భీమిని: తయారు చేసిన మట్టి విగ్రహాలతో విద్యార్థులు

ఆంధ్రజ్యోతి Sun, 01 September 2019
https://epaper.andhrajyothy.com/c/43091778

# చిట్టిచేతులతో ప్రతిమల తయారీ

**బెల్లంపల్లి పట్టణం, న్యూస్‌టుడే:** చిట్టి చేతులతో వినాయక విగ్రహాలను చిన్నారులు తయారు చేశారు. పట్టణంలోని మాతృమందిర్ పాఠశాలలో చిన్నారులు పిండితో గణేష్ ప్రతిమలను తయారుచేసి అబ్బురపరిచారు. ఉపాధ్యాయులు ఈ ప్రతిమలను చూసి ఆశ్చర్యపోయారు. హెచ్‌ఎం స్వర్ణలత పాల్గొన్నారు.

**బెల్లంపల్లి పట్టణం:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు. ప్రిన్సిపల్ గోపాల్ మాట్లాడుతూ.. గణేష్ విగ్రహాలను మట్టితో తయారు చేసినవి ప్రతిష్ఠించుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రకృతి సిద్ధమైన పూలనే వాడాలన్నారు. ఎన్‌ఎస్ఎస్ అధికారి జి.మోహన్, అధ్యాపకులు రాజేశ్వర్‌రావు, డాక్టర్ ఏకాంబరం, తిరుపతి పాల్గొన్నారు.



పిండితో తయారుచేసిన విగ్రహాలతో చిన్నారులు



ర్యాలీ చేపడుతున్న విద్యార్థులు

**బెల్లంపల్లి పట్టణం:** మట్టి వినాయకులనే పూజించాలంటూ జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. బజార్‌ఏరియా జిల్లా పరిషత్ పాఠశాల నుంచి కాంటాచౌరస్తా వరకు ప్రదర్శన చేపట్టారు. పర్యావరణానికి మేలు చేకూర్చే మట్టి వినాయకులనే పూజించాలని నినాదాలు చేశారు. జనహిత సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం కాంటాచౌరస్తా వద్ద 500 మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు ఆడెపు సతీష్ తెలిపారు. జనహిత సేవా సమితి సభ్యులు సంతోష్, విజయ్‌కుమార్, శివప్రసాద్, వెంకటేష్ పాల్గొన్నారు.



పిండి వినాయకుడితో చిన్నారి

## పర్వదినం.. పర్యావరణ హితం

- మట్టి విగ్రహాలతోనే వినాయక చవితికి సార్థకత
- పీవోపీ విగ్రహాలతో పర్యావరణానికి హాని



మంచిర్యాల గోదావరినదిలో నిమజ్జనం చేసిన తర్వాత కరిగిపోని విగ్రహాలు(ఫైల్)

### పీవోపీ అంటే..

మంచిర్యాలఅర్బన్ :ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ అంటారు. జిప్సంను దాదాపుగా 150 డిగ్రీల సెంటిగ్రేడ్ వద్ద వేడి చేసి ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తయారు చేస్తారు. పీవోపీ పొడికి నీటిని చేరిస్తే ఆమిశ్రమం అత్యంత గట్టిగా ఉంటుంది. నివాసాలు, కార్పొరేట్ సంస్థలు, థియేటర్లలో కప్పుల కోసం పీవోపీని వాడుతుంటారు. ఎముకలకు అతుకులు వేయటాని కి కట్టే కట్ల కోసం పీవోపీ పొడిని వినియో గిస్తారు. నిర్మాణాల్లో, వైద్యంలో అత్యంత దృడంగా ఉండటానికి మాత్రమే పీవోపీని వినియోగిస్తారు. నీళ్లలో కరిగే స్వభావం అతి తక్కువగా ఉండే పీవోపీ విగ్రహాలను నిమజ్జనం చేయటం వల్ల అవి చివరకు అవశేషాలుగా మిగిలిపోతున్నాయి. దీనివల్ల భక్తుల మనోభావాలు దెబ్బతినటమే కాకుండా పర్యావరణానికి తీవ్ర హాని కలుగుతోంది.

### పర్యావరణానికి హాని..

పీవోపీ విగ్రహాలు నీటిలో కరగకపోవటం వల్ల నీటి ప్రవాహానికి తీవ్ర విఘాతం కలుగుతోంది. పీవోపీ విగ్రహాలకు పూసే రంగులు హానికరమని పర్యావరణ వేత్తలు చెబుతున్నారు. పీవోపీ వినియోగం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. శ్వాసకోశ వ్యాధులు, సోకే అవకాశం ఉంది. నీటిలో పెరిగే చేపలు జలచరాలు, మొక్కలు బతకలేవు.

### నాడు. ఇలా..

- మట్టికి సులువుగా కరిగే గుణం ఉంటుంది. విగ్రహాల తయారీలో ఎరువు మట్టి వినియోగంతో పూడిక సమస్యలు తొలగుతాయి అందుకే మట్టికి ప్రాధాన్యం ఇచ్చేవారు.
- వినాయక చవితినాడు 18రకాల పత్రులతో మట్టివిగ్రహాన్ని పూజించేవారు. ఆధునిక వైద్యం అందుబాటులో లేనిరోజుల్లో వర్షాకాలంలో వరదల తర్వాత జరిగే నీటి కాలుష్యాన్ని నివారించేందుకు 18 రకాల పత్రులతో మట్టి విగ్రహాన్ని పూజించి వాటిని తెల్లారే నదిలో నిమజ్జనం చేసేవారు.
- పూజల్లో ఈపత్రులను ఎందుకు వాడాలంటే ఇవి నీటిని శుభ్రపర్చటంలో ఆరితేరినవి.
- తాగే నీటిని శుభ్రపర్చటంతో పాటు జలచరాలను కాపాడుకునేందుకు వినాయక చవితిని జరుపుకునే వారు. నిజానికి వినాయక చవితి పర్యావరణానికి పూర్తిగా మేలు చేసే పండుగ.



# మట్టి గణ

సంప్రదాయంగా వస్తున్న పండుగలను ప్రస్తుతం జరుపుకు
దుతున్నాయి. వినాయక చవితి అనగానే ఆకర్షణ, హంగ
రంగా పెద్ద ఉపద్రవాలను నిర్మిస్తూ పోతున్నాం. మట్టిగణ
శాదు. ప్రాణాంతక రసాయనాలతో తయారయ్యే గణేశ్ విగ్రహాలు నీటిలో నిమజ్జనం చేసిన తర్వాత కొద్దిరోజుల వరక
పాత విధానాలతో(మట్టి విగ్రహాలు)క

## ఏడేళ్లుగా మట్టి విగ్రహాలు పంపిణీ



మట్టి విగ్రహాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

బెల్లంపల్లి: బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఏడేళ్లుగా మట్టి వినాయకులను తయారు చేసి భక్తులకు అందిస్తున్నారు. రసాయనిక పదార్థాలతో తయారు చేసిన విగ్రహాలను ప్రతిష్ఠించడం వల్ల పర్యావరణానికి హాని కలుగుతుండటంతో పాటు నిమజ్జనం చేసిన చెరువు నీరు కూడా కలుషితమవుతుందని 2013 నుంచి ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్వతహాగా మట్టి విగ్రహాలను తయారు చేసి పంపిణీ చేస్తున్నారు. భక్తులు ,ప్రజలకు పర్యావరణంపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రతియేటా 300 వరకు మట్టి విగ్రహాలను తయారు చేసి అడిగిన ప్రతి ఒక్కరికి ఉచితంగా అందజేసి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సారి కూడా మట్టి విగ్రహాలను తయారు చేసి భక్తులకు అందజేయడానికి సన్నాహాలు చేశారు.

## పర్యావరణ ప్రేమికులు

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని పలు స్వచ్ఛంద సంస్థలు ప్రతిఏటా మట్టి వినాయకులను పంపిణీ చేస్తూ పర్యావరణానికి కృషి చేస్తున్నారు. జిల్లా కేంద్రానికి చెందిన పద్మ సందేశ్ గుప్త, తన స్నేహితులతో కలిసి ఫ్రెండ్స్ అనిమల్ ట్రస్టును ఏర్పాటు చేశారు. ప్రతిఏటా వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని దాతల సహకారంతో మట్టి వినాయక విగ్రహాలను తయారుచేసి ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. 2017లో ఏర్పాటు చేసిన ట్రస్టు ద్వారా ప్రతిఏటా 5 వేల మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఆదివారం, సోమవారాల్లో ఉచితంగా పంపిణీ చేయనున్నారు.



మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న ట్రస్టు సభ్యులు(ఫైల్)

### రెండేళ్లుగా ఉచిత పంపిణీ



2017లో ఫ్రెండ్స్ అనిమల్ ట్రస్టును ఏర్పాటు చేశా. వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతి ఏటా 5 వేల మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా అందిస్తున్నాం. గతంలో జిల్లా కేంద్రంకు మాత్రమే పరిమితమైన ఈ ఉచిత పంపిణీని జగిత్యాల, న్యూఢిల్లీ వరకు విస్తరింపజేశాం.

– పద్మసందేశ్ గుప్త, ఫ్రెండ్స్ అనిమల్ ట్రస్టు, ఫౌండర్, చైర్మన్, మంచిర్యాల

## పెరుగుతున



మట్టి విగ్రహాలను తయారు చేస్తున్న విద్యార

జన్నారం(ఖానాపూర్): వాతావరణ కాలుష్య నివారణలో భాగంగా వికాస్ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మూడేళ్లుగా మట్టి విగ్రహాలను తయారు చేసి ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. మొదటి సంవత్సరం కేవలం 25 విగ్రహాలు, రెండో సంవత్సరం 60 విగ్రహాలను

# మట్టి గణపతులనే పూజించాలి

- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్
- ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రతిమల తయారీ
- జనహిత ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ
- నేడు కాంటా చౌరస్తా వద్ద పంపిణీ




'జనహిత' ఆధ్వర్యంలో ర్యాలీ తీస్తున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

**బెల్లంపల్లి టౌన్:** మట్టి గణపతులనే పూజించాలని విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు మట్టి విగ్రహాలను శనివారం పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ మేకల గోపాల్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గణేశుడి ప్రతిమలను తయారు చేయించి పంచుతున్నట్లు చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గజెల్లి మోహన్, లెక్చరర్లు డాక్టర్ ఏకాంబరం, రాజేశ్వర్‌రావు, తిరుపతి, ప్రభాకర్, శంకర్, రజిత, మాధవ కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

### జనహిత ఆధ్వర్యంలో ర్యాలీ

జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో బజార్ ఏరియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో పట్టణంలో ర్యాలీ తీశారు. బజార్ ఏరియా మీదుగా కాంటా చౌరస్తా వరకు కొనసాగింది. సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీశ్ మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం 4 గంటలకు కాంటా చౌరస్తా వద్ద 500 మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. మండపాల్లో మట్టి గణపతిని ప్రతిష్ఠించిన మండలి సభ్యులను నవరాత్రి ఉత్సవాల్లో అతిథుల చేతుల మీదుగా శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అందజేస్తామని తెలిపారు. సేవా సమితి కార్యదర్శులు పంతంగి సంతోష్, కాంపెల్లి విజయ్‌కుమార్, కోశాధికారి కొడిపెళ్లి గిరిప్రసాద్, కార్యవర్గ సభ్యుడు పనాస వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.





# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

లక్షెట్టిపేట, ఆగస్టు 31 (ప్రభన్యూస్)
వినాయక చవితి ఉత్సవాలను ప్రతీఒక్కరు ప్రశాంతంగా జరుపుకోవాలని లక్షెట్టిపేట సీఐ నారాయణ నాయక్ అన్నారు. శనివారం పీస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినాయక మండపాల నిర్వాహకులు నిబంధనలను పాటించాలని, ఎలాంటి గొడవలకు తావు లేకుండా పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఆది మదుసుధన్‌రావు, పీస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులచే మట్టి గణపతుల తయారీ

లక్షెట్టిపేట మండలంలో...

**లక్షెట్టిపేట** : పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో శనివారం విద్యార్థులచే మట్టి గణపతులను తయారు చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మట్టి వినాయకుల విశిష్టతను వివరించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన విగ్రహాలను విద్యార్థులకు అందజేసి ప్రతీఒక్కరు తమ ఇండ్లలో మట్టి విగ్రహాలనే పూజించే విధంగా తల్లిదండ్రులకు, కుటుంబసభ్యులకు, గ్రామస్తులకు అవగాహన కల్పించాలని, ప్రతీఒక్కరు పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి మండలంలో...

**బెల్లంపల్లి** : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ విద్యార్థిని, విద్యార్థులకు, అద్యాపకులకు విద్యార్థిని, విద్యార్థులు తయారు చేసిన మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా కళాశాలలో ఎన్ఎస్ఎస్ కార్యకర్తలతో మట్టి విగ్రహాలను చేయించి పంపిణీ చేయడం జరుగుతుందని, దీని ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని, తద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చునని, పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని, ప్రకృతి సిద్ధంగా దొరికే ఆకులు, పూలు, వాటి యొక్క ప్రాదాన్యతను తెలుసుకొని ప్రతీఒక్కరు ప్రకృతిలో మమేకమై జీవించాలని, ప్రకృతిని కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బి.మోహన్, అద్యాపకులు రాజేశ్వర్‌రావు, డాక్టర్ ఏకాంబరం, తిరుపతి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

నస్పూర్ మండలంలో...

**నస్పూర్** : వినాయక చవితి పండుగను పురస్కరించుకొని శ్రీరాంపూర్ జీఎం లక్ష్మినారాయణ నస్పూర్ సేవాభవన్‌లో శనివారం మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరు మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని, కాలుష్య రహితంగా పండుగను జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ గోవిందరాజు, అధికారులు శివరావు, సేవాజ్యోతి సభ్యులు రత్న, కళ, సునిత తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న సీఐ, పాల్గొన్న పీస్ కమిటీ సభ్యులు, మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న దృశ్యం, మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న జీఎం

Pamphlets released by NSS Unit

# జాతీయ సేవా పథకం (NSS)

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల

బెల్లంపల్లి - 504 251, జిల్లా ~~ఆదిలాబాద్~~, మంచిర్యాల

## ప్రకృతిని ఆరాధిద్దాం-దేవుడిని పూజిద్దాం

ప్రియమైన ప్రజలారా! ప్రకృతి ప్రేమికులారా!!

నవ నాగరికత పేరుతో కాలుష్యం కోరల్లో చిక్కుకొని రోగాలతో బ్రతుకు వెళ్లదీస్తూ, రణగొణ ధ్వనులతో సహజీవనం చేస్తూ, అదే అభివృద్ధిగా భావిస్తూ, సుఖంగా జీవిస్తున్నామని మనకు మనమే ఆత్మవంచన చేసుకుంటున్న ఈ ఆధునిక యుగంలో గతాన్ని ఒక్కసారి స్మరించుకుంటే పూర్వ రోజులలో ఆనాటి ప్రజలు ప్రకృతితో మమేకమై, వాటిపైనే ఆధారపడి సహజీవనం చేస్తూ, నిరాడంబరంగా జీవిస్తూ, ఆరోగ్యంగా ఎలా జీవించారో అర్థమౌతుంది. అందువల్లనే ప్రకృతిని యధాతథంగా మన తరాలకు అందించడం జరిగింది. కాని మనం నేడు సుఖమయ జీవనానికి అలవాటు పడి ఆధునిక సౌకర్యాలతోని, విలాసాల కొరకు ప్రకృతి ప్రసాదించిన అడవులను సర్వనాశనం చేసి కాలుష్య కారకాలైన రసాయన ఫ్యాక్టరీలు స్థాపించి, ప్లాస్టిక్ వస్తువులపై మోజు పెంచుకొని, మన భవిష్యత్తును మనమే నాశనం చేసుకుంటూ అభివృద్ధి అనే ముసుగులో బ్రతుకుతున్నాము. ఆ ముసుగును తొలగించాల్సిన బాధ్యత మనపైన ఉంది.

ఆనాటి రోజులను స్ఫూర్తిగా తీసుకొని మనము వీలైనంత మేరకు ప్రకృతిని మరియు పర్యావరణాన్ని కాపాడకపోతే భావితరాలు మనల్ని క్షమించవు. నేడు "వినాయక చవితి వేడుకలు" ఎంతో ఘనంగా జరుపుకోవాలనుకుంటున్న ఈ సమయంలో దీని వల్ల పర్యావరణానికి ఏమైన హాని కలుగుతుందా? అనేది. ఒక్కసారి ఆలోచించి దానిని నివారిస్తూనే వేడుకలు ఏ విధంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవచ్చో పరిశీలిద్దాం.

**చేయాల్సినవి :**

- బంక మట్టితోనే వినాయకుని ప్రతిమను తయారుచేద్దాం.
- వినాయకుని పూజించాలంటే 22 రకాల పత్రి (ఆకులు) అవసరం కాబట్టి ఆ 22 రకాల మొక్కలను మన పరిసరాలలో నాటి పెంచి పోషిద్దాం.
- నిమజ్జనం చేసేటప్పుడు ప్రతిమతో పాటు పిండి పదార్థాలను మాత్రమే నీటిలో వదులుదాం.
- భక్తి ప్రపత్తులతో భక్తి పాటలనే తక్కువ ధ్వనితో, భజనలతో, చప్పట్లతో పాడుకుందాం.

**చేయకూడనివి :**

- వినాయకుడి ప్రతిమకు మెర్క్యురి, లెడ్, ఆర్సెనిక్-క్రోమియం, నికెల్ కలిపియున్న మెరిసే రసాయనిక రంగులు వాడొద్దు. వీటితో నీటిలోని చేపలు ఇతర జీవరాసులు చనిపోతాయి.
- నిమజ్జనం చేసేప్పుడు నూనె, నెయ్యిలతో తయారు చేసిన పిండి వంటలు నీళ్లలో వదలొద్దు. ఇవి చేపలను ఉక్కిరిబిక్కిరి చేసి చంపేస్తాయి.
- నిమజ్జనం చేసేప్పుడు విగ్రహాల్ని బావుల్లోకాని, ఊట చెరువుల్లో కాని వదలొద్దు. ఎందుకంటే అక్కడ ఉండే ఊటలు ఆగిపోయే ప్రమాదం ఉంది.
- ఎక్కువ ధ్వనులతో (DJ Sound) పాటలు పెట్టవద్దు. ఈ చప్పుళ్లకు పక్షులు భయపడే అవకాశం ఉంది. చదువుకునే పిల్లలు, గుండె నొప్పితో బాధపడేవారు, వృద్ధులు ఈ ధ్వనులను తట్టుకోలేరు.
- వినాయక పూజ కార్యక్రమాలలో ప్లాస్టిక్ వస్తువులు వాడొద్దు.

పై విషయాలను గమనించి మన ప్రకృతిని మనమే కాపాడుకుందాం !

**పర్యావరణ వినాశనం-జాతి వినాశనం**
**పర్యావరణ పరిరక్షనే-భావితరాలకు భవిష్యత్తు**
**కాలుష్యానికి తెర దించుదాం-పచ్చని పత్రి మొక్కలను పెంచుదాం**
**భూమి, జల కాలుష్యాన్ని నివారిద్దాం-భవిష్యత్తు తరాలను బ్రతుకనిద్దాం**

వాసవి ఆఫ్‌సెట్ ప్రింటర్స్, బెల్లంపల్లి. ఫోన్ : 222285

6

# AWARENESS PROGRAM ON ENVIRONMENTAL PROTECTION-PREPARATION OF CLAY IDOLS OF GANAPATHI

## Report

**Dated: 02-09-2019**

In connection with the upcoming festival of Vinayaka chavithi that falls on 02-09-2019, the N.S.S Unit of the college has taken up the preparation of eco-friendly Ganesh idols with clay in the college premises under the guidance of N.S.S Program Officer, Sri .G.Mohan, Lecturer in Public Administration.

Students prepared idols of Ganapathi by using clay with the help of molds. Due to the lack of awareness on usage of chemicals i.e. Plaster of Paris, plastic material and synthetic colors in making idols, the environmental pollution has been increased very much. Students prepared idols of Ganapathi with clay and distributed to students and staff of this college and to surrounding people of Bellampally town.

Pamphlets have been released by the principal, regarding the awareness of using eco-friendly Ganapathi idols and distributed to the surrounding people by the students. Students and the people were aware of the 'do's and 'don'ts during the festival procedure and Nimajjanam.

NSS Programme Officer

PRINCIPAL
Govt. Degree College
Bellampalli-504 2..
Dist. Mancherial (T.S.)